## గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 22-07-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-07-22 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-07-23 | 2022-07-24 | 2022-07-25 | 2022-07-26 | 2022-07-27 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 6.0 | 6.0 | 4.0 | 18.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.2 | 33.9 | 34.0 | 34.5 | 33.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.5 | 23.9 | 24.3 | 24.5 | 23.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 86 | 80 | 79 | 75 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 54 | 52 | 50 | 66 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 7.0 | 10.0 | 8.0 | 7.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 290 | 280 | 280 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 7 | 7 | 8 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

వర్ష సూచన ఉన్నందున విత్తుటకు తగినంత తేమ వున్న చోట వర్షాధార పంటలు విత్తుకొనుటకు అనుకూలం.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున ఇంకా వేరుశనగ విత్తని రైతులు వెంటనే విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం పిలక దశలో వున్న వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు తప్పనిసరిగా రాక్సిల్ 1 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి.రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున వర్షాధారంగా చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • విత్తే ముందు 10-12 గంటల సేపు గింజలు నానబెట్టి, ఆరబెట్టి పొలంలో పలుచగా వెదజల్లుకోవాలి. |
| కంది | ప్రస్తుతం వర్షం పడిన ప్రాంతాలలో కంది విత్తేందుకు అనువైన సమయం కనుక రైతులు ఎల్.ఆర్.జి.30, ఎల్.ఆర్.జి.41, టి.ఆర్.జి.22 వంటి రకాలను ఎన్నుకొని ఏక పంటగా గాని (ఎకరాకు 4-5 కిలోల విత్తనం) లేక వేరుశనగలో 7:1 నిష్పత్తిలో అంతర పంటగా గాని వేసుకొనుటకు సిద్ధం చేసుకుని సరిపడు వర్షం పడి నేలలో తేమ ఉన్నప్పుడు విత్తుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో ఎదిగే దశలో వున్న మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా వేప గింజల కషాయం @ 5% పిచికారి చేసుకోవాలి (లేక) ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10-15 చొ.న. అమర్చుకోవాలి. ఎరలకు ఆకర్షించబడిన లార్వాలను నాశనం చేయాలి. • గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే నివారణగా లార్విన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |